@netifocusnews @focustv

http://epaper.netifocusnews.com
www.netifocusnews.com
TS-18-0006625

# నేటి ఫోకస్ న్యూస్


అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

FOCUS TELUGU TV అనునిత్యం - ప్రజాపక్షం

ఎడిటర్: యం.తరుణ్ || తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం మా ఈ నేటి ఫోకస్ న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రిక || హైదరాబాద్ || శుక్రవారం 17, జనవరి 2025 || పేజీలు: 04

సంపాదకీయం



# సర్పంచ్ ఎన్నికల్లో పనులు చేసే పార్టీకే పెద్దపీట

## ఫోకస్ మార్క్

మాంకలి తరుణ్ (జర్నలిస్ట్) ఫోకస్ టీవీ, నేటి ఫోకస్‌న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రిక చైర్మన్ చీఫ్ ఎడిటర్


తెలంగాణలో త్వరలో జరుగనున్న సర్పంచ్ ఎన్నికలపై సర్వత్ర ఉత్కంటనెలకొంది. సర్పంచ్‌ల పదవి కాలం పూర్తయి స్పెషల్ అధికారులచే గ్రామ పంచాయతీలు కొనసాగుతున్నాయి. ఈ సారి జరుగనున్న సర్పంచ్‌ల ఎన్నికలను అధికార కాంగ్రెస్ పార్టీ,బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నాయి. స్థానిక సర్పంచ్, ఇతర ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికలలో పట్టుసాధిస్తే... వచ్చే సాధారణ ఎన్నికలలో విజయం సులభతరం అవుతుందని బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు పావులు కదుతున్నట్లు తెలుస్తోంది. కాగా అధికార కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంతో పాటు గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ రైతు రుణమాఫీ, రైతు బంధు ఇవ్వకుండ కాలయాపన చేయడం వల్ల రైతులకు తీవ్ర ఇబ్బందులు తలెత్తాయని ఎవరెవరికి ఎంతెంత ఇవ్వాలని ఉన్నతాధి కారులు, కలెక్టర్లు, మంత్రులతో సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించి రుణమాఫీతో పాటు అర్హులైన రైతులకు రైతు బందు ఇస్తు కసరత్తు మొదలు పెట్టి వేగవంతంగా సర్వేలు న్విహిస్తుంది. దీంతో రైతుల మొములో ఆనందం వెల్లువిస్తుంది. గత ప్రభుత్వం ఇవ్వని రుణమాఫీ, కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందన్నందుకు హర్షం ప్రకటిస్తున్నారు. గతంలో తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో బీఆర్ఎస్ (టీఆర్ఎస్) ప్రభుత్వహయాంలో ఐదేళ్ల సర్పంచ్‌లుగా ఉన్న వారు గ్రామ పంచాయతీలలో నెలకొన్న మౌలిక సమస్యలను తీర్చుటకు ప్రభుత్వానికి విన్న వించుకున్న నిధులు రాకున్న ఆలస్యంగాన్నైన ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందనే నమ్మకంతో అంతర్గత రోడ్లు,మరికి కాలువలు(డ్రైనేజీలు) తాగునీటి సదుపాయాలు (నల్లనీరు) వీధిల్యెట్లు, గ్రంధాయాలు, స్మశానవాటికల అభివృద్ధి, ప్రభుత్వ పాఠశాలలకు కాంఫౌండ్, మూత్రశాలలు, తాగునీరు, కొత్తగా గదుల నిర్మాణాలు ఇలా ఆయా గ్రామ పంచాతీలకు కావల్సిన మౌలిక సదుపాయలకు స్వంత డబ్బులతో అభివృద్ధి పనులు చేట్టారు. మిగతా 2లో..

## సీఎంకు సంక్రాంతి ఆఫర్ ఇస్తున్నా

- లై డిటెక్టర్ పరీక్షకు నేను రెడీ, మీరు రెడీనా?
- ఎన్నిసార్లు పిలిచినా వస్తా, ఎన్ని ప్రశ్నలు వేసినా సంతృప్తికర సమాధానం ఇస్తానన్న కేటీఆర్

2






## తిరుగుపయనం

- విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారిపై పెరిగిన వాహనాల రద్దీ
- మరో రెండు రోజుల పాటు రద్దీ..
- ట్రాఫిక్, టోల్ ప్లాజా సిబ్బందికి తగు సూచనలు
- రద్దీకి అనుగుణంగా తగు చర్యలు తీసుకుంటున్నామన్న రాచకొండ సీపీ

హైదరాబాద్/నల్లగొండ, (నేటి ఫోకస్‌న్యూస్)-జనవరి 17: సంక్రాంతి పండుగ సందర్భంగా సొంతూళ్లకు వెళ్లి తిరిగి వస్తున్న వారితో విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారిపై వాహనాల రద్దీ పెరిగింది. కొర్లపహాడ్, పంతంగి టోల్ ప్లాజాల వద్ద వాహనాల రద్దీ నెలకొంది. వాహనదారులు ఇబ్బంది పడకుండా పోలీసులు తగిన ఏర్పాట్లు చేశారు. రెండు రోజుల్లో 95 వేల వాహనాలు : సంక్రాంతి పండుగకు తమ సొంతూళ్లకు వెళ్లిన నగరవాసులు, ఉద్యోగులు అందరూ తిరిగి హైదరాబాద్ నగరం బాట పట్టారు. దీంతో విజయవాడ-హైదరాబాద్ రహదారిపై వాహనాల రద్దీ ఒక్కసారిగా పెరిగింది. బుధవారం, గురువారం రెండు రోజుల్లో 95 వేల వాహనాలు మిగతా 2లో..



## మైనింగ్ మాఫియాపై ఉక్కుపాదం మోపాలి

- జిల్లాలో చెలరేగుతున్న మైనింగ్ మాఫియా
- తాటిపాములలో అనుమతులు లేకుండా ఎదేచ్చగా బ్లాస్టింగ్
- బ్లాస్టింగ్ ధాటికి ఇండ్లకు బీటలు
- పిల్లలు, గర్భిణీలు, వృద్ధుల ప్రాణాలకు ముప్పు
- ప్రజల జీవితాలకు మరియు ఆస్తులకు రక్షణ కల్పించాలి
- బిసి పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్

వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్): అక్రమ మైనింగ్ మాఫియాపై ఉక్కుపాదం మోపాలని బిసి పొలిటికల్ జెఎసి రాష్ట్ర చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం వనపర్తి జిల్లా శ్రీరంగాపూర్ మండలం తాటిపాములలో అక్రమంగా బ్లాస్టింగ్ చేస్తున్న ప్రాంతాన్ని, బ్లాస్టింగ్ వల్ల దెబ్బతిన్న ఇండ్లను గ్రామస్తు లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆర్‌బిఆర్ క్రషర్ యజమానులు ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఎదేచ్చగా బ్లాస్టింగ్ చేస్తున్నా కూడా అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తూ అక్రమ మైనింగ్ వ్యాపారులకు కొమ్ముకాస్తున్నారని



మండిపడ్డారు. గ్రామంలో సంవత్సరాలుగా అక్రమంగా బ్లాస్టింగ్ చేస్తున్నారని, దీంతో మిగతా 2లో..

## ఓఎంఆర్ పద్ధతిలో నీట్ యూజీ

- ఒకే రోజు, ఒకే షిఫ్ట్‌లో పరీక్ష
- నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ వెల్లడి
- విద్యార్థులపై ఒత్తిడి తగ్గే అవకాశం



న్యూఢిల్లీ, (నేటి ఫోకస్‌న్యూస్)-జనవరి 17: నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్-అండర్‌గ్రాడ్యుయేట్ (నీట్ యూజీ)-2025ను ఓఎంఆర్ పద్ధతిలో నిర్వహించనున్నట్లు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) గురువారం ప్రకటించింది. ఈ పరీక్ష ఒకే రోజు, ఒకే షిఫ్ట్‌లో జరుగుతుందని తెలిపింది. మిగతా 2లో..


## బీదర్ దొంగల బీభత్సం



- అఫ్జల్‌గంజ్‌లో ఫైరింగ్ కలకలం
- పోలీసులపై బీదర్ దొంగల ముఠా కాల్పులు, ఒకరి అరెస్ట్
- ఉదయం బీదర్‌లో ఏటీఎం డబ్బులు చోరీ చేసిన గ్యాంగ్
- రాయపూర్ వెళ్లేందుకు ప్లాన్..
- కాల్పుల్లో గాయపడ్డ రోషన్ ట్రావెల్స్ మేనేజర్ జహంగీర్
- పోలీసుల అదుపులో ఓ నిందితుడు..

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-జనవరి 17: ఉదయం బీదర్‌లో ఏటీఎంలో డబ్బులు జమచేసే వాహనంపై దాడి చేసి దోచుకున్న బీదర్ దొంగలు హైదరాబాద్‌లోనూ కలకలం సృష్టించారు. దొంగలను వెతుక్కుంటూ వచ్చిన బీదర్ పోలీసులపై దుండగులు కాల్పులు జరిపారు. ఈ ఘటనలో ఒకరికి గాయాలు కాగా, ముఠాలో ఓ వ్యక్తిని పోలీసులు పట్టుకున్నారు. మిగతా 2లో..


## 12 మంది మావోల హతం



- రెండు కిలోమీటర్ల మేర వెంటాడిన భద్రతా దళాలు
- తెలంగాణ సరిహద్దు మారేడుబాక అడవుల్లో ఘటన..
- వెయ్యిమందితో ఆపరేషన్.. భారీగా ఆయుధాల స్వాధీనం
- మావోయిస్టుల సాంకేతిక టీమ్ కమాండర్ లొంగుబాటు

➤ వివరాలు 02లో..

నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
శుక్రవారం 17, జనవరి 2025



సంపాదకీయం

# సర్పంచ్ ఎన్నికల్లో పనులు చేసే పార్టీకే పెద్దపీట

ఫోకస్ మార్క్

(మొదటి పేజీ తరువాయి..)

అయితే ఐదేళ్లు పూర్తయిన ప్రభుత్వం నుండి ఎంతుకు నిధులు మంజూరు కాకపోవడంతో నిరాశనిస్పృహలకు గురైన కొందరు సర్పంచ్‌లు అప్పులబాధలు తప్పుకోలేక ఆత్మ హత్యలు చేసుకుంటే, మరి కొందరు సొమ్ములు, భూములు అమ్ముకొని గ్రామాభివృద్ధికి చేసిన అప్పులు తీర్చుకున్నారు.అయితే ఇటీవల సర్పంచ్ తమకు రావలసిన పాత బకాయిలు ఇవ్వాలంటూ ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు చేపట్టారు.ఛలో హైదరాబాద్, అసెంబ్లీ ముట్టడి కార్య క్రమాలు చేపట్టారు.అయితే ఆశ్చర్యం కల్గించే విషయం ఏమిటంటే గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ నేతలు వీరికి మద్దతు ఇచ్చి ఆందోళన కార్యక్రమాలు చేపడం విమర్శలకు తావిస్తుంది. ఇక గత ప్రభుత్వం హయాంలో సర్పంచ్‌లు చేసిన పనులకు బిల్లులు ఇవ్వకపోవడంతో సర్పంచ్ అనేక ఇబ్బందులు పడ్డారని వారు ఇచ్చిన విజ్ఞప్తులను పరిశీలించి బిల్లులు ఇచ్చుటకు ఉన్నతాధికారులు, కలెక్టర్లతో సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించి బిల్లులు ఇచ్చుటకు ఆదేశాలు జారిచేశారు. ఇలా గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను సరిదిద్ది రైతులకు, ప్రజలకు న్యాయం జరిగేలా చేస్తే తమ ప్రభుత్వంపై ప్రజల్లో విశ్వాసం ఏర్పడి కాంగ్రెస్ పార్టీకే పట్టం కడుతారని దూరదృష్టితో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు,ఎమ్మెల్యే, నాయకులు శ్రమిస్తున్నారు.మరో పక్కా బీసీ కులగణనను వేగవంతం చేసి వచ్చే స్థానిక సర్పంచ్ ఎన్నికల నాటికి జనాభా దామాషా ప్రకారం సర్పంచ్ ఎన్నికలు జరిగేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇలా ఎవరికి వారేధీమాతో సర్పంచ్ ఎన్నికలపై ఆశలు పెంచుకుంటున్నారు. అంతే కాకుండా ఇప్పటికే ఆయా పార్టీలు గ్రామాలలో పరోక్షంగా, ప్రత్యేక్షంగా ప్రచారాలు చేపట్టాయి. అయితే కొని ౨ గ్రామ పంచాయితీలలో కొందరు ముందుకు వచ్చి పర్పంచ్ పదవులను వేలం పాటలు పాడి, గ్రామపంచాయతీల అభవృద్ధికి నిధులను విడుదల చేసిన సందర్భాలు ఉన్నాయి. ఇంకా ఎంతో మంది ఔత్సాహికులు ఉన్నా గ్రామ పంచాయతీల రిజర్వేషన్లు ఎటూ తేలక డ్కెలామలో ఉన్నారు.స్థానిక సర్పంచుల ఎన్నికలు ఎప్పుడు ప్రకటిస్తారోనని ఆశగా ఎదురుచూస్తున్నారు. రాజకీయ పార్టీలు ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చి తప్పుకుంటే ప్రజలు మళ్లి వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ది చెబుతారు. పదేళ్లలో రైతులు, సర్పంచ్‌లు, ప్రజలు ఎదురుకున్న ఇబ్బందులను పరిగనలోకి తీసుకొని ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం భిన్నంగా పరిపాలన చేస్తుందని, ఇలా పారదర్శంగా పనులు చేసే కాంగ్రెస్ పార్టీకే ప్రజలు పట్టం కడుతారని పలువురు భావిస్తున్నారు.

*– మాంకలి తరుణ్ (జర్నలిస్ట్) చైర్మన్, చీఫ్ ఎడిటర్*



## మైనింగ్ మాఫియాపై ఉక్కుపాదం మోపాలి

(మొదటి పేజీ తరువాయి..)

ఇండ్లు పూర్తిగా దెబ్బతిన్నాయని గ్రామంలోని ప్రజలు ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియక భయంతో జీవిస్తున్నారన్నారు. బ్లాస్టింగ్ శబ్దానికి పిల్లలు, గర్భిణీలు, వృద్ధులు, గుండె జబ్బులు ఉన్న వారు ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. అక్రమ మైనింగ్, బ్లాస్టింగ్ కార్యకలాపాలు స్థానిక పర్యావరణ వ్యవస్థకు కోలుకోలేని నష్టాన్ని కలిగించే అవకాశం ఉందన్నారు. అనుమతుల గురించి జిల్లా మైనింగ్ అధికారి, స్థానిక తహసీల్దార్, ఎస్సైలకు ఫోన్ చేసి అడగగా బ్లాస్టింగ్ చేయడానికి తాము ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని తెలిపాన్నారు.సరైన అనుమతులు లేకుండా, భద్రతా చర్యలు లేకుండా నిర్వహిస్తున్న అనధికార బ్లాస్టింగ్ కార్యకలాపాలను నిలిపివేసి, తాటిపాముల గ్రామంలోని నివాసితుల జీవితాలకు, ఆస్తులకు రక్షణ కల్పించాలని జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బిసి పొలిటికల్ జెఎసి జిల్లా అధ్యక్షుడు వనం తిరుపతయ్య యాదవ్, రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, నాయకులు మహేందర్ నాయుడు, రాఘవేందర్ గౌడ్, దేవర శివ, జితేందర్, మాజీ సర్పంచ్ బజారయ్య, నాగరాజు యాదవ్, వెంకటయ్య, పోషన్న, సుబద్రమ్మ, వెంకటమ్మ, సుశీలమ్మ గ్రామస్తులు పాల్గొన్నారు.

## సీఎంకు సంక్రాంతి ఆఫర్ ఇస్తున్నా

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)–జనవరి 17:

**సీఎం రేవంత్ రెడ్డికి సంక్రాంతి ఆఫర్ ఇస్తున్నా: కేటీఆర్ రేవంత్‌రెడ్డికి సంక్రాంతి ఆఫర్ ఇస్తున్నా. రేవంత్ ఇద్దరం లై డిటెక్టర్ పరీక్షలు చేయించుకుందాం. లైవ్‌లో లై డిటెక్టర్ పరీక్షలకు నేను సిద్ధం. లై డిటెక్టర్ పరీక్షలకు తేదీ, సమయం, స్థలం రేవంత్‌రెడ్డి ఇష్టం. మళ్లీ విచారణకు రావాలని ఈడీ చెప్పలేదు పిలిస్తే వస్తాను. –కేటీఆర్**

ఏసీబీ లాగానే ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కూడా అడిగిన ప్రశ్నలనే మళ్లీ మళ్లీ అడిగిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. 7 గంటల పాటు కొనసాగిన ఈడీ విచారణ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. అడిగిన ప్రశ్నలనే తిప్పి తిప్పి అడిగారని, విచారణకు ఎన్నిసార్లు పిలిచినా వస్తానని ఈడీకి చెప్పినట్లు కేటీఆర్ తెలిపారు. తాను ఏ తప్పు చేయకున్నా చట్టాలను గౌరవించే పౌరుడిగా విచారణకు వచ్చానని, ఒక్క రూపాయి అవినీతి చేయలేదని స్పష్టం చేశారు. రేవంత్‌రెడ్డిపై ఈడీ కేసు ఉందని, అందుకే తనపై కూడా కేసు పెట్టించారని కేటీఆర్ ఆరోపించారు. జడ్జి ముందు ప్రత్యక్ష విచారణకు సిద్ధమని, దమ్ముంటే సీఎం రేవంత్‌రెడ్డి రావాలని సవాల్ విసిరారు.

**నిరూపిస్తే ఏ శిక్షకైనా సిద్ధమే..**

తనపై పెట్టిన కేసుల్లో లై డిటెక్టర్ పరీక్షకు కూడా తాను సిద్ధమని కేటీఆర్ ప్రకటించారు. తనకు కోర్టులు, జడ్జిలపై నమ్మకం ఉందని, చివరకు న్యాయమే గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తాను తప్పు చేయలేదని, చేయబోనని, తప్పు చేశానని నిరూపిస్తే ఏ శిక్షకైనా సిద్ధమని ఈ సందర్భంగా తెలిపారు.

# 12 మంది మావోల హతం

చర్ల, (నేటి ఫోకస్‌న్యూస్)–జనవరి 17:

తెలంగాణ సరిహద్దులకు 15 కిలోమీటర్ల దూరంలో.. ఛత్తీసగఢ్‌లోని మారేడుబాక అడవుల్లో తుపాకులు గర్జించాయి. డీఆర్‌జీ, కోబ్రా బలగాలకు చెందిన వెయ్యిమంది నిర్వహించిన ఆపరేషన్‌లో.. తమకు తారసపడ్డ మావోయిస్టులను రెండు కిలోమీటర్ల దూరం వరకు వెంటాడి.. వేటాడి కాల్చిచంపారు. పోలీసుల కథనం ప్రకారం.. బీజాపూర్ జిల్లా పూజారికాంకేర్ సమీపంలోని మారేడుబాక అడవుల్లో మావోయిస్టులు సమావేశమైనట్లు బలగాలకు ఉప్పందింది. దీంతో.. గురువారం ఉదయం సుమారు వెయ్యి మంది డీఆర్జీ, కోబ్రా బలగాలు కూంబింగ్‌కు ఉపక్రమించాయి. ఉదయం 9 గంటల సమయంలో బలగాలకు మావోయిస్టులు తారసపడడంతో.. ఇరువైపులా కాల్పులు మొదలయ్యాయి. మధ్యాహ్నం మూడు గంటల వరకు కాల్పులు కొనసాగాయి. ఓ దశలో తమవైపు నష్టం జరుగుతున్నట్లు గుర్తించిన మావోయిస్టులు అడవుల్లోకి వెళ్లగా.. బలగాలు వారిని రెండు కిలోమీటర్ల దూరం వరకు వెంటాడాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో మొత్తం 12 మంది మావోయిస్టుల మృతదేహాలను, భారీగా ఆయుధాలు, మందుపాతరలను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. మృతులను గుర్తించాల్సి ఉందన్నారు. మృతుల్లో తెలుగువారు ఉండిఉంటారని



పోలీసులు అనుమానిస్తున్నారు. శుక్రవారానికి వివరాలు తెలుస్తాయని చెప్పారు. కాగా.. ఈ ఏడాది జరిగిన ఎన్‌కౌంటర్లలో ఇప్పటి వరకు 20 మంది నక్సల్స్ మృతిచెందినట్లు బస్తర్ రేంజ్ ఐజీ కార్యాలయం తెలిపింది. ఈ నెల 12న బీజాపూర్‌లో జరిగిన నేషనల్‌పార్క్ ఎన్‌కౌంటర్లో ఐదుగురు, సుకుమా జిల్లా పాలగూడ అడవుల్లో జరిగిన కాల్పుల్లో ముగ్గురు చొప్పున మావోయిస్టులు మృతిచెందినట్లు గుర్తుచేసింది.

**కమల్‌దాస్ ఉసెండీ లొంగుబాటు..**

మావోయిస్టు పార్టీలో టెక్నికల్ టీమ్ కమాండర్‌గా పనిచేస్తున్న గింజురాం అలియాస్ కమల్‌దాస్ ఉసెండీ గురువారం ఛత్తీసగఢ్‌లోని కొండగావ్ జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోయాడు. 27 ఏళ్లుగా ఇతను నక్సల్‌బరి ఉద్యమం, మావోయిస్టు పార్టీలో పనిచేశాడు. మిలీషియా సభ్యుడుగా కూడా పనిచేసినట్లు పోలీసులు తెలిపారు. ప్రస్తుతం టెక్నికల్ టీమ్ కమాండర్‌గా పనిచేస్తున్నాడు. కమల్‌దాసపై రూ.25 లక్షల రివార్డు ఉందని, ప్రభుత్వం తరఫున ఇతనికి ప్యాకేజీని అందజేస్తామని పోలీసులు వెల్లడించారు.

# బీదర్ దొంగల బీభత్సం

(మొదటి పేజీ తరువాయి..)

అఫ్జల్‌గంజ్‌లో సాయంత్రం ఈ ఘటన చోటు చేసుకుంది. నిందితులు ముగ్గురు రాయ్‌పూర్ వెళ్లేందుకు టికెట్ బుక్ చేసుకున్నారు. సాయంత్రం వారు బస్ కోసం వేచి చూస్తున్న సమయంలో పోలీసులు రావడంతో వారిపై ఫైరింగ్ జరిపారు. ముఠా జరిపిన కాల్పుల్లో ట్రావెల్స్ మేనేజర్ జహంగీర్ కడుపులోకి బుల్లెట్ దూసుకెళ్లింది. జహంగీర్‌ను అక్కడే సమీపంలోని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ప్రత్యక్ష సాక్షి అహ్మద్ చెప్పిన ప్రకారం "మధ్యాహ్నం ఇద్దరు వ్యక్తులు వచ్చి రోషన్ ట్రావెల్స్‌లో మూడు టికెట్లు రాయపూర్‌కు బుక్ చేశారు. తిరిగి సాయంత్రం ఏడు గంటలకు ట్రావెల్స్ కార్యాలయానికి వచ్చారు. అక్కడ నుంచి మేము వారిని మినీ బస్సుల్లో బస్సులు ఆగే స్థలం వద్దకు తరలించడానికి సిద్ధమయ్యాం. ఇదే సమంయలో మా సిబ్బంది అనుమానంగా ఉన్న బ్యాగేజీ తనిఖీ చేస్తారు. అదే క్రమంలో రాయపూర్‌కు వెళ్తున్న నిందితుల బ్యాగేజీలను కూడా తనిఖీ చేస్తుండగా వారు డబ్బులు తీసి మా సిబ్బందికి ఇవ్వడానికి ప్రయత్నించారు ఈ క్రమంలో అదే మినీ బస్సులో ఉన్న కర్ణాటక పోలీసులు తాము పోలీసులమని సిబ్బందికి చెప్పారు. ఇంతలోనే ఆ ముగ్గురు బ్యాగులో నుంచి తుపాకీ తీసి కాల్పులు జరపారు. దీంతో మా మేనేజర్ జహంగీర్‌కు పొత్తికడుపుతో పాటు కాలికి గాయాలయ్యాయి."

**పోలీసుల అదుపులో ఓ నిందితుడు..**

సమాచారం అందుకున్న ఈస్ట్ జోన్ డీసీపీ ఘటన స్థలానికి చేరుకున్నారు. మొత్తం ముగ్గురు నిందితులు కాగా ఒకరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మిగతావారిని పట్టుకునేందుకు హైదరాబాద్ పోలీసులు రంగంలోకి దిగారు. ఉదయం ఇద్దరు సభ్యులున్న ఈ గ్యాంగ్ ఏటీఎంలో డబ్బులు పెట్టేందుకు వచ్చిన సిబ్బందిపై కాల్పులు జరిపి రూ.93 లక్షలున్న నగదుతో పరారయ్యారు. ఈ ఘటనలో ఓ సెక్యూరిటీ గార్డ్ ప్రాణాలను కోల్పోయారు. వారిని వెతుక్కుంటూనే బీదర్ పోలీసులు హైదరాబాద్ వచ్చారు.

## మత సామరస్యానికి ప్రతీకగా రంగాపూర్ నిరంజన్ వలి దర్గా జాతర 17న గంధోత్సవం

**– రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి తరలిరానున్న భక్తులు**

**– అన్ని ఏర్పాట్లుచేసిన అధికారులు**

అచ్చంపేట, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఆర్.భరత్)–జనవరి 16:

అచ్చంపేట మండలంలోని రంగాపూర్, దర్గాతండాలోని నిరంజన్ వలి దర్గా మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తోంది. జిల్లాలో ప్రసిద్ధి చెందిన జాతరల్లో రంగాపూర్ ఒకటి. ఈఉర్సు నల్లమల ప్రజలకు ప్రత్యేక సంబరం. ఈనెల 17వ తేదీ శుక్రవారం రాత్రి నుంచి వారం రోజులపాటు వైభవంగా ఉర్సును నిర్వహిస్తారు. హిందూ, ముస్లింలు అనే తేడాలేకుండా ఉర్సుకు జిల్లా నలుమూలల నుంచే కాక రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు హాజరై దర్గాలో మొక్కులు చెల్లించుకుం టారు. దర్గాను సందర్శించి మొక్కుబడి చెల్లిస్తే కోరిన కోర్కెలు తీరుతా యని భక్తుల విశ్వాసం. భక్తులు ఉత్సవాల్లో పాల్గొని మొక్కుబడి ఉన్న వా రు కందూరు చేసి మేకలు, గొర్రెలను బలి ఇస్తుంటారు. ఉర్సు రంగా పూర్ పిలవబడుతున్న ఈదర్గా వద్ద భక్తులు ఉత్సవాల సమయంలోనే కాక వివిధరోజుల్లో దర్గా దర్శించుకొని మొక్కులు చెల్లించుకుంటారు. అమ్రాబాద్ మండలం ప్రజలు ఏ శుభకార్యక్రమం చేసిన మొదట కొం డపై ఉన్న దర్గాను దర్శించుకొని తమ కార్యక్రమాలు ప్రారంభిస్తారు. వా రం రోజుల పాటు నిర్వహణ రంగాపూర్ ఉర్సును దర్గతండా, రంగా పూర్ పంచాయతీలు, దర్గా కమిటీ ఆధ్వర్యంలో వారం రోజులపాటు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు 17న రాత్రి గంధోత్సవం ఉంటుంది. గంధం మొదటి రోజు ఖవాలీ, జియారత్తో పాటు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. అచ్చంపేట పట్టణంలోని నారాయణ ప్రసాద్ ఇంటి నుంచి గంధాన్ని తీసుకెళ్లడం అనవాయితీగా వస్తుంది.



## సునీత విలియమ్స్ స్పేస్‌వాక్..

- **7 నెలల తర్వాత ఐఎస్ఎస్**
- **నుంచి మొదటిసారి బయటకు**

కేప్ కెనవెరాల్, (నేటి ఫోకస్‌న్యూస్)–జనవరి 17:

భారత సంతతి అమెరికన్ వ్యోమగామి సునీత విలియమ్స్.. దాదాపు ఏడు నెలల తర్వాత అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్) నుంచి మొదటిసారి బయటకు అడుగుపెట్టారు. ఐఎస్ఎస్‌కు కమాండర్‌గా వ్యవహరిస్తున్న ఆమె, మరో వ్యోమగామి నిక్ హేగ్‌తో కలిసి గురువారం స్పేస్‌వాక్ చేశారని నాసా తెలిపింది. ఐఎస్ఎస్‌కు వెళ్లిన తర్వాత ఇద్దరు వ్యోమగాములకు ఇది మొదటి స్పేస్‌వాక్ కాగా, సునీత విలియమ్స్‌కు ఇది 8వ సారిగా నాసా పేర్కొన్నది. కేవలం వారం రోజుల అంతరిక్ష యాత్ర నిమిత్తం సునీత విలియమ్స్, విల్మోర్‌లను గత ఏడాది జూన్‌లో ఐఎస్ఎస్‌కు పంపారు. తిరుగు ప్రయాణంలో బోయింగ్ 'స్టార్‌లైనర్'కు సాంకేతిక లోపం తలెత్తటంతో.. వ్యోమగాములు ఐఎస్ఎస్‌లోనే ఉండిపోవాల్సి వచ్చింది. దాదాపు 10 నెలల తర్వాత ఈ ఏడాది మార్చి లేదా ఏప్రిల్‌లో వారిని భూమి మీదకు తీసుకొచ్చేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.

# తిరుగుపయనం

(మొదటి పేజీ తరువాయి..)

వెళ్లినట్లు అధికారులు చెప్పారు. చిట్యాల, అంకిరెడ్డిపాలెం, చౌటుప్పల్, తుఫ్రాన్ పేట, ఆందోల్ మైసమ్మ టెంపుల్ వద్ద వాహనాల రద్దీ లేకుండా పోలీసులు ఎప్పటికప్పుడు క్రమబద్ధీకరిస్తున్నారు.

**ట్రాఫిక్, టోల్ ప్లాజా సిబ్బందికి తగు సూచనలు**

సొంతూళ్లకు వెళ్లి తిరిగి వస్తున్న వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. విజయవాడ–హైదరాబాద్ జాతీయ రహదారిపై వాహనాల రద్దీ బాగా పెరిగింది. రద్దీకి అనుగుణంగా ట్రాఫిక్, టోల్ ప్లాజా సిబ్బందికి తగు సూచనలు చేశామని రాచకొండ సీపీ సుధీర్ బాబు అన్నారు. హైదరాబాద్‌కు వస్తున్న వాహనాలకు గ్రామాలకు వెళ్లేటప్పుడు ఎలాంటి సదుపాయాలు కల్పించాలమో తిరిగి వచ్చేటప్పుడు కూడా ట్రాఫిక్‌కు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకుంటున్నామని చౌటుప్పల్ ఏసీపీ మధుసూదన్‌రెడ్డి అన్నారు. వాహనాలు రద్దీ ఏర్పడే ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

**మరో రెండు రోజుల పాటు రద్దీ..**

విజయవాడ–హైదరాబాద్ జాతీయ రహదారిపై వాహనాల రద్దీ మరో రెండు రోజుల పాటు కొనసాగే అవకాశం ఉందని దానికి తగినట్లు ఏర్పాట్లు చేశామని అధికారులు చెబుతున్నారు. "సంక్రాంతి పండుగ ముగియడంతో విజయవాడ–హైదరాబాద్ జాతీయ రహదారిపై వాహనాల రద్దీ పెరిగింది. వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం. ఎలాంటి రోడ్డు ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నాం. రద్దీకి అనుగుణంగా ట్రాఫిక్, టోల్ ప్లాజా సిబ్బందికి తగు సూచనలు చేశాం." అని రాచకొండ సీపీ సుధీర్ బాబు అన్నారు.

# ఓఎంఆర్ పద్ధతిలో నీట్ యూజీ..

(మొదటి పేజీ తరువాయి..)

నేషనల్ మెడికల్ కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించింది. కేంద్ర విద్య, ఆరోగ్య శాఖల సుదీర్ఘ సంప్రదింపుల అనంతరం ఆఫ్‌లైన్‌లోనే పరీక్ష నిర్వహించాలని నిర్ణయించినట్టు తెలిపింది. బీఏఎంఎస్, బీయూఎంఎస్, బీఎస్ఎంఎస్ కోర్సుల కోసం కూడా నీట్ (యూజీ)ని రాయాలని పేర్కొన్నది. నేషనల్ కమిషన్ ఫర్ హోమియోపతి పరిధిలోని బీహెచ్ఎంఎస్ కోర్సు కోసం కూడా ఈ పరీక్షను రాయాలని చెప్పింది. ఆర్మ్‌డ్ ఫోర్సెస్ మెడికల్ సర్వీస్ హాస్పిటల్స్ నిర్వహించే బీఎస్సీ నర్సింగ్ కోర్సుల్లో చేరడం కోసం కూడా నీట్ (యూజీ), 2025ని రాయాలని వివరించింది. కంప్యూటర్ బేస్డ్ విధానం కన్నా పెన్, పేపర్ మోడ్ వల్ల విద్యార్థులపై ఒత్తిడి తగ్గుతుంది. అందువల్ల ఈ నిర్ణయాన్ని చాలా మంది విద్యార్థులు స్వాగతించే అవకాశం ఉంది. అభ్యర్థుల హాజరునుబట్టి చూసినపుడు మన దేశంలో అతి పెద్ద ప్రవేశ పరీక్ష నీట్. గత ఏడాది ఈ పరీక్షకు 24 లక్షల మందికిపైగా హాజరయ్యారు.

# మొక్కు తీర్చుకుని వస్తూ మృత్యుఒడికి..

మహారాష్ట్ర/భువనగిరి, (నేటి ఫోకస్‌న్యూస్)–జనవరి 17:

**మొక్కు తీర్చుకోవడానికి షిర్డీ వెళ్లిన ఓ కుటుంబం ప్రయాణిస్తున్న వాహనాన్ని ట్రాక్టర్ ఢీకొనడంతో నలుగురు దుర్మరణం చెందారు. అలాగే సంక్రాంతి పండుగకు సొంతూరు వెళ్లి తిరిగివస్తున్న వారి కారు అదుపుతప్పి లారీ కింద ఇరుక్కోవడంతో ఇద్దరు మృతిచెందారు. మృతిచెందిన వారిలో ఇద్దరు చిన్నారులు ఉన్నారు. మహారాష్ట్రలోని గంగాపూర్ వద్ద ఓ ఘటన చోటుచేసుకోగా, భువనగిరి జిల్లా కేంద్రం సమీపంలో మరో ఘటన చోటుచేసుకుంది. వివరాలు..**

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని కొండగడప గ్రామానికి చెందిన శ్యాంశెట్టి కృష్ణమూర్తి, ప్రేమలత దంపతులు తమ కొడుకు, కోడలుతో సరూర్‌నగర్ గ్రీన్ పార్కు ఏరియాలో నివాసం ఉంటూ కిరాణా దుకాణం నిర్వహిస్తున్నారు. వీరికి మనవడు పుట్టిన సందర్భంగా మొక్కుతీర్చుకోవడానికి షిర్డీకి వెళ్లాలని అనుకున్నారు. భోగి పండుగ రోజు పెద్ద కూతురు ప్రసన్నలక్ష్మి, చిన్న కూతురు బజ్జూరి స్రవంతి కుటుంబాలతో కలిసి హైదరాబాద్ నుంచి ప్రైవేట్ బస్సులో వెళ్లి షిర్డీ సాయిబాబా దర్శనం చేసుకున్నారు. ఆ తర్వాత స్థానికంగా తుఫాన్ వాహనం కిరాయికి తీసుకొని ఔరంగాబాద్‌లోని మినీ తాజ్‌మహల్‌ను సందర్శించారు. ఔరంగాబాద్–షిర్డీ మధ్యలో గంగాపూర్ వద్ద బుధవారం రాత్రి వీరు ప్రయాణిస్తున్న తుఫాన్ వాహనాన్ని ట్రాక్టర్ ఢీకొట్టడంతో శ్యాంశెట్టి ప్రేమలత (57) ఆమె కుమారుడి కొడుకు వైద్విక్ (6 నెలల బాలుడు), పెద్ద కూతురు తొల్పునూరి ప్రసన్నలక్ష్మి (42)తో పాటు ప్రసన్నలక్ష్మి పెద్ద కూతురు తొల్పునూరి అక్షిత (21) మృతిచెందారు. ప్రేమలత పెద్ద అల్లుడు శ్రీనివాస్, ప్రసన్నలక్ష్మి రెండో కూతురు శరణ్యతో పాటు ప్రేమలత భర్త కృష్ణమూర్తి, కుమారుడు వెంకన్నకు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వారు ఔరంగాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వీరి పరిస్థితి విషమంగా ఉంది. ప్రేమలత చిన్న కూతురు బజ్జూరి స్రవంతి, అల్లుడు రాంబాబుతో పాటు వీరి కుమారుడు, కుమార్తె ప్రమాదం నుంచి సురక్షితంగా బయటపడ్డారు. మృతదేహాలను పోస్టుమార్టం అనంతరం ఔరంగాబాద్ నుంచి స్వగ్రామానికి తరలించారు.

**సంక్రాంతి పండుగకు వచ్చి వెళ్తూ...**

మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం వెంకట్రాంతండాకు చెందిన గుగులోతు రవి, భూక్య సంతోష్ బావాబావమరుదులు. రవికి భార్య భవాని, కుమార్తె మోక్ష ఉండగా.. సంతోష్‌కు భార్య అనూష (26), ఇద్దరు కుమార్తెలు ప్రణశ్వని, చైత్ర (6) ఉన్నారు. రవి, సంతోష్‌లు కుటుంబాలతో కొంతకాలంగా హైదరాబాద్‌లోని రామంతాపూర్‌లో ఉంటున్నా రు. రవి, సంతోష్‌లు తమ భార్యాపిల్లలతో కలిసి సంక్రాంతి పండుగ జరుపుకునేందుకు కారులో స్వగ్రామం వెంకట్రాంతండాకు వెళ్లారు. బుధవారం అర్ధరాత్రి దాటిన తర్వాత తిరిగి హైదరాబాద్‌కు బయల్దేరారు. సంతోష్ కారు నడుపుతుండగా.. అతడి భార్య అనూషతో పాటు చిన్న కుమార్తె చైత్ర అతడి పక్కన కారు ముందు భాగంలో కూర్చున్నారు. మిగతావారు వెనక కూర్చున్నారు. గురువారం తెల్లవారుజామున 6.30 గంటల సమయంలో భువనగిరి జిల్లా కేంద్రానికి సమీపంలోని రాయగిరి వద్దకు రాగానే వరంగల్–హైదరాబాద్ హైవే బైపాస్ రోడ్డుపై ముందు వెళ్తున్న లారీ డ్రైవర్ నిర్లక్ష్యంగా ఇండికేటర్ వేయకుండా పక్కనే ఉన్న పెట్రోల్ బంక్‌లోకి ఒక్కసారిగా టర్న్ తీసుకున్నాడు. వెనకాలే వస్తున్న వీరి కారు అదుపుతప్పి లారీని ఢీకొట్టింది. కారు లారీ కిందిభాగంలో ఇరుక్కుపోవడంతో నుజ్జునుజ్జు అయ్యింది. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కారును జేసీబీ సహాయంతో బయటకు తీయగా.. అప్పటికే అనూష, చైత్ర మృతిచెందారు.



## యువకుడు ఆత్మహత్య

నేటి ఫోకస్ న్యూస్( కౌడిపల్లి)జనవరి 16



కౌడిపల్లి మండల్ కోడిపల్లి గ్రామానికి చెందిన పల్లె భిక్షం అతనికి ఇద్దరు పిల్లలు కృష్ణ మరియు అతని చెల్లి, కృష్ణా తన చిన్న వయసులో తల్లిని కోల్పోవడం జరిగింది, అయినా అధర్య పడకుండా తన చెల్లిని తల్లిలాగా చూసుకుంటూ,తల్లి లేదు అనే లోటు లేకుండా చూసుకోవడం జరిగింది,కృష్ణ చదువు మానేసి కూలి పనులు చేస్తూ, తన చెల్లి పెళ్లి కోసం నమ్మిన వారి దగ్గర అప్పులు చేస్తూ అప్పులు చెల్లించలేక తనకున్న టు వంటి కొద్ది పాటి పొలంలో అప్పుకు మించిన పంట పండక పోవడంతో మనోధైర్యాన్ని కోల్పోవడంతో తన పొలా నికి పక్కను న్నటువంటి అడవిలో చెట్టుకు ఉరి వేసుకోవడం జరిగింది, , ఘటన స్థలానికి చేరుకున్నటువంటి తల్లిదండ్రులు, గ్రామ స్తులు, సమాచారం మేరకు పోలీసులు ఘటన స్థలానికి చేరు కొని పంచనమ్మ చేయడం జరిగింది, తండ్రి ఫిర్యాదు మేరకు కృష్ణను పోస్టుమార్టం నిమిత్తం నర్సాపూర్ లోని ప్రభు త్వ ఏరియా ఆసుపత్రికి తరలించడం జరిగింది.



## వెంకట లక్ష్మమ్మ భూ లక్ష్మమ్మ జాతర

ఫోకస్ న్యూస్ ప్రతినిధి (స్టేట్ కోఆర్డినేటర్ భామిని రఘుపతి) జనవరి 16

సంగారెడ్డి జిల్లా కంది మండలము కలివేముల, గ్రామంలో ప్రతి సంవత్సరము సంక్రాంతి పర్వదినము మొదలుకొని మూడు రోజులపాటు వెంకట లక్ష్మమ్మ భూ లక్ష్మమ్మ జాతర అంగరంగ వైభవంగా జరుపుకుంటారు. అమ్మవారి జాతరలో అమ్మవారికి, పాలు, పెరుగు, నెయ్యి,తేనె, చక్కెర, పంచా మృతాలతో అమ్మవారికి అభిషేకించి పసుపు, కుంకుమ, గాజులు పట్టు వస్త్రాలతో అమ్మవారిని అలంకరించి బండ్లు బోనము డప్పు చెప్పులతో అమ్మవారికి చుట్టు ప్రదక్షిణ చేసి నైవేద్యము సమర్పించి అమ్మవారికి మొక్కులు తీసుకుంటారు. అమ్మవారి దర్శనము ఎంతో భాగ్యమని చుట్టుపక్కల గ్రామాల నుండి కాశీపురం, కలివేముల,చెర్లగూడెం , జూల్ కల్, ఇంద్రకరణ్, చేర్యాల గ్రామాల మధ్యరంగంలో అమ్మవారు వెలసి ఉండటం వలన చిన్నలు పెద్దలు అదేవిధంగా చుట్టుపక్కల పట్టణాల నుండి గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.



## సాంబార్ రైస్‌లో పురుగులు

### సీజ్ చేసిన జీహెచ్ఎంసీ ఫుడ్ సేఫ్టీ అధికారులు

అమీర్‌పేట్,నేటి ఫోకస్ న్యూస్ జనవరి 16:

సాంబార్ రైస్‌లో పురుగులు కనిపించిన సంఘటన బేగంపేట్‌లోని పర్యాటక భవన్‌లో కొనసాగుతున్న మినర్వా హొటల్‌లో వెలుగు చూసింది. నగరానికి చెందిన జీ.ఎస్. రాణా గురువారం మధ్యాహ్నం మినర్వా హొటల్‌కు తన సోదరుడితో కలిసి వెళ్లి, ప్లేట్ ఇడ్లీ, ఓ సాంబార్ రైస్ ఆర్డర్ చేశారు. కొద్ది సేపట్లోనే సాంబార్ రైస్ టేబుల్ పైకి రావడంతో రాణా తన భోజనాన్ని మొదలుపెట్టాడు. కాసేపటికే తాను తింటున్న సాంబార్ రైస్‌లో పురుగులు కనిపించడంతో ఖంగు తిన్న రాణా వెంటనే హొటల్ సిబ్బంది దృష్టికి తీసుకెళ్లాడు .హొటల్ నిర్వాహకులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్, ఫుడ్ సేఫ్టీ అధికారులకు ఫిర్యాదు చేశాడు. వెంటనే స్పందించిన ఫుడ్ సేఫ్టీ అధికారులు రాణా ఆర్డర్ చేసిన ఆహారాన్ని సీజ్ చేశారు. ఈ సందర్భంగా జీఎస్. రాణా మాట్లాడుతూ.. తెలంగాణ పర్యాటక భవన్ ఆవరణలో కొనసాగుతున్న హొటల్ కస్టమర్ల ఆరోగ్య భద్రత విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం మంచిది కాదని, దేశ వ్యాప్తంగా పర్యాటకులు వచ్చి పోతుండే ప్రదేశంలో ఇటువంటి ఆహార నాణ్యతా లోపాలు తలెత్తడం దురదృష్టకరమన్నారు.





## బిఆర్ఎస్ కార్యకర్తలు అధైర్యపడకండి.. ఆదుకుంటా..
## : మాజీ మంత్రి దయాకర్ రావు

పెద్దవంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు జనవరి 16

పెద్దవంగరం మండలం అవుతపురం గ్రామంలో ఈరోజు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్రావు మండలంలోని గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బెల్లంకొండ ఎల్లగౌడ్ కుమారుడు శివకుమార్ గౌడ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. అదే గ్రామానికి చెందిన బొమ్మెరబోయిన సోమన్న అనారోగ్యంతో మృతి చెందారు. కాగా విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్రావు గురువారం బాధిత కుటుంబాలను పరామర్శించి, మనోధైర్యం కల్పించాడు. ఈ కార్యక్రమంలో గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షులు పాలకొండ కృష్ణమూర్తి శర్మ, బెల్లంకొండ సోమనర్సయ్య, కోట అశోక్, కమ్మగాని అశోక్, బొమ్మెరబోయిన కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.



## యువత మంచి మార్గంతో వారి లక్ష్యాన్ని చేరుకోవాలి





- జెపిఎల్ సీజన్ మూడు ముగింపు ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీఐ శంకర్ నాయక్
- ఆస్ఫూర్తితో లక్ష్యాన్ని ఛేదించాలి

అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ జనవరి 16

నాగర్ కర్నూలు జిల్లా పదర మండలం జ్యోతి నాయక్ తండా గ్రామపంచాయతీ పరిధిలో ఉన్నటువంటి జ్యోతి నాయక్ తండా, రాయల గడ్డి తండా, కార్లకుంట గ్రామంలోని యువకులందరూ కలిసి నిర్వహించిన జ్యోతి నాయక్ తండ ప్రీమియం సీజన్ 3 టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న అమ్రాబాద్ సిఐ శంకర్ నాయక్ ఈ కార్యక్రమంలో యువత చెడు అలవాట్లకు దూ రంగా ఉండి వారి జీవిత గమ్యాన్ని ఒక గోల్గా ఏర్పాటు చేసుకొని లక్ష్యం చేరేవరకు పట్టు ఇడవకుండా పట్టుదలతో ఉండాలని తెలియజేశారు. ఈ సందర్భంగా జ్యోతి తండా ప్రీమియం లేగ్ సీజన్ 3 టోర్నమెంట్లో మొదటి స్థానంలో నిలిచిన ఆర్యన్ పవర్ హీటర్స్, అదేవిధంగా రెండో స్థానంలో నిలిచిన రాయల్ ప్రదీప్ హంటర్స్, బహుమతులను ప్రధానము చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో జ్యోతి నాయక్ తండా గ్రామ పెద్దలు మరియు పదరా మాజీ జెడ్పిటిసి రాంబాబు నాయక్, అచ్చంపేట కౌన్సిలర్ శివకుమార్, తండా పెద్దమనిషి జ్యోతి నాయక్, జ్యోతి నాయక్ తండ మాజీ డిప్యూటీ సర్పంచ్ సాయి రాథోడ్, తండా నాయకులు రవీందర్ నాయక్, లింగ నాయక్,రెడ్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు

## మత సామరస్యానికి ప్రతీకగా రంగాపూర్ నిరంజన్ వలి దర్గా జాతర

- 17న గంధోత్సవం
- రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి తరలిరానున్న భక్తులు
- అన్ని ఏర్పాట్లుచేసిన అధికారులు

అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ జనవరి 16



అచ్చంపేట మండలంలోని రంగాపూర్, దర్గాతండాలోని నిరంజన్ వలి దర్గా మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తోంది. జిల్లాలో ప్రసిద్ధి చెందిన జాతరల్లో రంగాపూర్ ఒకటి. ఈఉర్సు నల్లమల ప్రజలకు ప్రత్యేక సంబరం. ఈనెల 17వ తేదీ శుక్రవారం రాత్రి నుంచి వారం రోజులపాటు వైభవంగా ఉర్సును నిర్వహిస్తారు. హిందూ, ముస్లింలు అనే తేడాలేకుండా ఉర్సుకు జిల్లా నలుమూలల నుంచే కాక రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు హాజరై దర్గాలో మొక్కులు చెల్లించుకుంటారు. దర్గాను సందర్శించి మొక్కుబడి చెల్లిస్తే కోరిన కోర్కెలు తీరుతాయని భక్తుల విశ్వాసం. భక్తులు ఉత్సవాల్లో పాల్గొని మొక్కుబడి ఉన్న వారు కందూరు చేసిమేకలు, గొర్రెలను బలి ఇస్తుంటారు. ఉర్సు రంగాపూర్ పిలవబడుతున్న ఈదర్గా వద్ద భక్తులు ఉత్సవాల సమయంలోనే కాక వివిధరోజుల్లో దర్గా దర్శించుకొని మొక్కులు చెల్లించుకుంటారు.అమ్రాబాద్ మండలం ప్రజలు ఏ శుభకార్యక్రమం చేసిన మొదట కొండపై ఉన్న దర్గాను దర్శించుకొని తమ కార్యక్రమాలు ప్రారంభిస్తారు.వారం రోజుల పాటు నిర్వహణ రంగాపూర్ ఉర్సును దర్గతండా, రంగాపూర్ పంచాయతీలు, దర్గా కమిటీ ఆధ్వర్యంలో వారం రోజులపాటు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు 17న రాత్రి గంధోత్సవం ఉంటుంది. గంధం మొదటి రోజు ఖవాలీ, జియారత్తో పాటు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. అచ్చంపేట పట్టణంలోని నారాయణ ప్రసాద్ ఇంటి నుంచి గంధాన్ని తీసుకెళ్లడం అనవాయితీగా వస్తుంది. ఈనెల17న శుక్రవారం రాత్రి అచ్చంపేట మహబుబ్ స్వామి దర్గాతో పాటు మన్ననూర్, అమ్రాబాద్ బల్మూర్, లింగాల, ఉప్పునుంతల, బొమ్మనపల్లి పెనిమిళ్ల, నాగర్ కర్నూల్, తెల్కపల్లి, కొల్లాపూర్ వనపర్తి, మహబుబ్ నగర్ ప్రాంతాల నుంచి గంధాన్ని ఊరేగింపుగా తీసుకవస్తారు. బొమ్మనపల్లి నుంచి గంధాన్ని గుర్రంపై తీసుకురావడం ప్రత్యేక ఆకర్షణ. గ్రామాల నుంచి బయలు దేరిన గంధాలు అర్ధరాత్రి వరకు రంగాపూర్కు చేరుకుటాయి. అన్ని ప్రాంతాల నుంచి గంధోత్సవాలుచేరుకోగానే భక్తులు రెట్టించిన ఉత్సాహంతో నత్యాలు చేస్తూ వేడుకల్లో పాల్గొంటారు. 18న తెల్లవారుజామున ఉర్సు ప్రారంభమై వారంరోజలు పాటు జాతర కొనసాగుతుంది. ఉమామహేశ్వర క్షేత్ర సందర్శన... రంగాపూర్ గ్రామానికి 5 కిలోమీటర్ల దూరంలో కొండపై వెల సిన శ్రీ ఉమామహేశ్వర క్షేత్రాన్ని కూడా దర్గా దర్శనంతరం భక్తులు సందర్శించడం అనవాయితీ. రంగాపూర్ ఉర్సుకు రెండు రోజుల ముందే శ్రీ ఉమామహేశ్వర క్షేత్రంలో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవు తాయి. రంగాపూర్ ఉర్సుకు వచ్చిన భక్తులుకుల, మత బేధాల్లేకుండా విధిగా ఉమామహేశ్వర స్వామిని దర్శించుకుంటారు. మత సామరస్యానికి దర్పణం పట్టే ఈరెండు ఉత్సవాలుఒకే సారి ముగుస్తాయి. ప్రత్యేక బస్సులు రంగాపూర్ ఉర్సు, ఉమామహేశ్వర బ్రహ్మోత్సవాల సందర్భంగా అచ్చంపేట ఆర్టీసీ డిపో .నుంచి ప్రత్యేక బస్సులు నడుపుతున్నారు. నాగర్కర్నూలు–అచ్చంపేట–రంగాపూర్, రంగాపూర్–ఉమామహేశ్వరం కొండపైకి 12 ఆర్టీసీ బస్సులు నడుపుతున్నట్లు డీఎం ప్రసాద్ తెలిపారు. ఉమామహేశ్వరం కొండపైకి ప్రైవేట్ వాహనాలు అనుమంతిచరు. కింది కొండ భోగమహేశ్వరం వద్ద నిలిపివేస్తారు. ప్రయాణికులు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించాల్సి ఉంటుంది.



## జననేస్తం దిన పత్రిక క్యాలెండరును ఆవిష్కరించిన పులిమామిడి రాజు

- నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించి, ప్రశంసించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు

జనవరి 15(సదాశివపేట-సంగారెడ్డి)

సదాశివపేట పట్టణంలోని బుధవారము రోజున జననేస్తం దిన పత్రిక వారు రూపొందించిన 2025 నూతన సంవత్సర క్యాలెండరును రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు తన స్వహస్తాలతో ప్రారంభించి తన మిత్రులకు అందజేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు మాట్లాడుతూ జననేస్తం వార్త పత్రిక నిరంతరం ప్రజల సమస్యలతో పాటు, ముఖ్యమైన సమాచారంతో, సామాజిక దృక్పథంతో పనిచేస్తుందని కొనియాడారు. వార్త పత్రిక మీడియాలో జననేస్తం పత్రిక చాలా ప్రఖ్యాతిగాంచిందని, జిల్లాలో మరియు రాష్ట్ర నలుమూలల జరిగే ప్రతి ఒక్క సమస్యను వార్త రూపకంగా మలిచి, పాత్రికేయులు సేకరించిన వార్తలను ప్రజలకు అందిస్తున్నారని అందుకు జననేస్తం రిపోర్టర్లను వారు అందిస్తున్న సమాజ సేవలన్ని అభినందనీయం అని పులి మామిడి రాజు అన్నారు. ఇట్టి కార్యక్రమంలో జననేస్తం ఎడిటర్ ఎల్గొయి ప్రభాకర్ , కె. శ్రీధర్ కుమార్ జర్నలిస్ట్ లీడర్, సి హెచ్. కిరణ్ కుమార్ జర్నలిస్ట్, సతీష్ తివారీ మరియు పి. ఎం. ఆర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.



## ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయుల సంఘం, తెలంగాణ రాష్టం వారి కాలమానిని ఆవిష్కరించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులి మామిడి రాజు

ఫోకస్ న్యూస్ ప్రతినిధి( స్టేట్ కోఆర్డినేటర్ బామిని రఘుపతి )జనవరి 16

సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణం లోని తన క్యాంపు కార్యాలయంలో తమ చేతుల మీదుగా నూతన క్యాలెండర్ న్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పులిమామిడి రాజు మాట్లాడుతూ ముందుగా ఎస్సీ ఎస్టీ తెలంగాణ రాష్ట్రం నాయకులకు మరియు ఉపాధ్యాయుల అందరికి నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. %బాజూుఖూ% అనేది నిరంతరం ఉపాధ్యాయుల సమస్యలను తీర్చే కోణంలో దూసుకెళ్తుందని, ఇట్టి సంస్థలో పనిచేస్తున్నటువంటి ప్రతి ఒక్కరికి పేరు పేరున రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులి మామిడి రాజు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో చవాన్ సుభాన్ సింగ్ స్టేట్ జి.ఎస్, కుర్రి చంద్రశేఖర్ స్టేట్ అసోసియేట్ ప్రెసిడెంట్, పెద్దాపురం దుర్గయ్య డిస్టిక్ ప్రెసిడెంట్, పల్లె శ్రీనివాస్ ముదిరాజ్ కంది విలేజ్, ఎల్గోయి ప్రభాకర్ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ తెలంగాణ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ మరియు పి.ఎం.ఆర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.





## అయ్యప్ప ఆభరణాల ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జయప్రకాష్ రెడ్డి

ఫోకస్ న్యూస్ (సదాశివపేట టౌన్)జనవరి 16

మకరసంక్రాంతి పురస్కరించుకొని సదాశివపేట పట్టణంలోని ధర్మశాస్త్ర అయ్యప్ప ఆభరణాల ఊరేగింపు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జయప్రకాశ్ రెడ్డి చేతుల మీదుగా మామిడి రాజు టీజర్ యువసేన జువెలర్స్ షాప్ క్యాలెండర్ ఆవిష్కరణ జరిపినారు ఇట్టి కార్యక్రమంలో సి డి ఐ చైర్మన్ రామ్ రెడ్డి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కౌన్సిలర్ పిల్లోడు విశ్వనాథ్ శంకర్ గౌడ్ చిరు గోవర్ధన్ రెడ్డి కౌన్సిలర్ గుండు రవి విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఎంపీ రఘునందన్ రావును మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి


ఫోకస్ న్యూస్ ప్రతినిధి(స్టేట్ కోఆర్డినేటర్ బామిని రఘుపతి) జనవరి 16

శ్రీయుత గౌరవనీయులైన మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు గారిని మర్యాదపూర్వకంగా కలిసిన ఉమ్మడి మెదక్ నిజామాబాద్ కరీంనగర్ ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ సి.అంజి రెడ్డి గారు మరియు సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గోదావరి అంజి రెడ్డి.

## స్వర్గీయ శ్రీ పబ్బతి నరసింహా రెడ్డి గారి జ్ఞాపకార్థం క్రికెట్ టోర్నమెంట్

ఫోకస్ న్యూస్ ప్రతినిధి( స్టేట్ కోఆర్డినేటర్ భామిని రఘుపతి) జనవరి 16

సదాశివపేట మండలం వెల్టూర్ గ్రామంలో స్వర్గీయ శ్రీ పబ్బతి నరసింహా రెడ్డి గారి జ్ఞాపకార్థం వారి కుమారుడు పబ్బతి రత్నాకర్ రెడ్డి PACS ఛైర్మెన్ గారు వారి కుటుంబ సభ్యుల తరుపున క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. ఈ టోర్నీలో 8 జట్లు పాల్గొని దీంట్లో సందర్భంగా ఈ రోజు జరిగిన ఫైనల్లో కమండోస్ లెవెన్ విజేత గా నిలిచింది రన్నర్ గా రైజింగ్ టైటాన్స్ నిలిచింది ఈ టోర్నీకి ముఖ్య అతిథిగా చింతా ప్రభాకర్ సంగారెడ్డి ఎమ్మెల్యే గారు హాజరై ఇరు జట్ల కెప్టెన్లు రాకేష్ , జ్ఞానేశ్వర్ మరియు క్రిడాకారులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పబ్బతి రత్నాకర్ రెడ్డి గారు PACS ఛైర్మెన్ , తొంట యాదమ్మ క్రిష్ణ తాజా మాజీ ఎంపీపీ , పెద్దగోల్ల ఆంజనేయులు %బ=వా% మండల అధ్యక్షు లు , టీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు గడిల సుధీర్ రెడ్డి , సుదర్శన్ మాజీ సర్పంచ్ , మాణిక్ రెడ్డి ముబారాక్ పూర్ మాజీ సర్పంచ్ ,



టీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు సయ్యద్ చోటు , మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గొల్ల నవీన్ గారు , పంచాయతీ కార్యదర్శి అనిల్ గారు , గ్రామ నాయకులు సురేందర్ రెడ్డి , సురేష్ , శేఖర్ గౌడ్ , సతీష్ గౌడ్ , శ్రీకాంత్ ప్రవీణ్ మల్లేశం , ఫయ్యాజ్ పాల్గొన్నారు